రాజారామ్మోహన్‌రాయ్ స్ఫూర్తి.. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి

1. **వితంతు పునర్వివాహ చట్టం 1856కి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
   1. లార్డ్ డల్హౌసీ హయాంలో ఈ చట్టాన్ని రూపొందించారు
   2. లార్డ్ కానింగ్ హయాంలో ఈ చట్టాన్ని అమలు చేశారు
   పై ప్రకటనల్లో ఏది సరైనది?
   ఎ)1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు
   సమాధానం: సి

వివరణ: గవర్నర్ జనరల్ లార్డ్ డల్హౌసీ (1848-56) హయాంలో ఈ చట్టాన్ని రూపొందించారు. వైస్రాయ్ లార్డ్ కానింగ్ (1856-62) హయాంలో ఈ చట్టాన్ని అమలు చేశారు. కాబట్టి ప్రకటన 1, 2 సరైనవి.

- పసి వయసులోనే పెళ్లి పీటలెక్కి వితంతువుగా మిగలడం అనేది నాటి రోజుల్లో ఎక్కువగా జరిగేది. స్త్రీ పరిపూర్ణ వ్యక్తిగా ఎదిగిన తరువాత జరగాల్సిన వివాహం ఆమె ఆడుకునే వయసులోనే జరిగేది. తల్లిదండ్రులు కన్యాశుల్కం ఆశతో వృద్ధులతో వివాహం జరిపించేవారు. లోకం తెలియని పసి వయసులో మరొకరికి ఇల్లాలిగా వెళ్లేది. పెద్ద వయసైన భర్త చనిపోతే అప్పట్లో సతీ సహగమనం వంటి దురాచారం కూడా ఉండేది. బ్రహ్మ సమాజాన్ని స్థాపించి సాంఘిక దురాచారాలపై పోరాడిన రాజా రామ్మోహన్ రాయ్ కృషి వల్ల సతీ సహగమనానికి చట్టపరంగా అడ్డుకట్ట పడింది. ఆయన ఆశయాలు కొనసాగిస్తూ ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వితంతు వివాహాల కోసం కృషి చేశాడు.
- ఆంధ్రలో కందుకూరి వీరేశలింగం పంతులు వంటి సంఘసంస్కర్తలు వితంతు పునర్వివాహాల్ని ప్రోత్సహించారు. వితంతు వివాహాలు శాస్త్ర సమ్మతమేనని కందుకూరి నిరూపించాడు.
- 1856 భారతదేశంలో వితంతు పునర్వివాహ చట్టం అమలుకు ముందు 1829లో లార్డ్ విలియం బెంటిక్ సతీ సహగమన ఆచారాన్ని రద్దు చేశారు.
- 'చాంపియన్ ఆఫ్ ఉమెన్ రిఫార్మర్ ఇన్ ఇండియా' అనే బిరుదు కలిగిన ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ వితంతు పునర్వివాహాల కోసం పోరాటం చేశాడు. ఇతని పోరాట ఫలితంగా అప్పటి గవర్నర్ జనరల్ డల్హౌసీ 1856లో వితంతు పునర్వివాహ చట్టం ప్రవేశపెట్టాడు.
- వితంతు పునర్వివాహాన్ని చట్టబద్ధం చేసింది 1852 జూలై 16న. ఈ చట్టం అమల్లోకి వచ్చింది మాత్రం 1856 జూలై 26న.
- 1856 డిసెంబర్ 7న విద్యాసాగర్ మొదటి అధికారిక వితంతు పునర్వివాహాన్ని కలకత్తాలో జరిపించాడు.
- దక్షిణ భారతదేశంలో వీరేశలింగం 1881 డిసెంబర్ 11న మొదటి అధికారిక వితంతు పునర్వివాహాన్ని (బాలవితంతువు అయిన గౌరమ్మ, గోగులమూడి శ్రీరాములు) రాజమండ్రిలో తన స్వగృహంలో జరిపించాడు.

2. **రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం ఎందుకంటే...**
   ఎ) రాష్ట్రపతి పార్లమెంటు ఉభయ సభల సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు
   బి) పార్లమెంట్ ఉభయ సభల మధ్య సంబంధాలను రాష్ట్రపతి నియంత్రిస్తారు
   సి) పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన చట్టాలను రాష్ట్రపతి ఆమోదిస్తారు
   పై వాటిలో ఎన్ని సరైనవి?
   ఎ) ఒకటి బి) రెండు
   సి) మూడు డి) ఏదీకాదు
   సమాధానం: సి

వివరణ: భారత రాజ్యాంగంలోని ఐదో భాగంలో పార్లమెంటు నిర్మాణం, అధికారాలు, బాధ్యతల గురించి వివరించారు. కేంద్ర శాసన సభను పార్లమెంటు అని 79వ ప్రకరణ పేర్కొంటుంది. ఈ అధికరణ ప్రకారం పార్లమెంటు అంటే లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి. పార్లమెంటరీ తరహా వ్యవస్థ ప్రకారం భారత పార్లమెంటులో రాష్ట్రపతి అంతర్భాగం. పార్లమెంటులోని ఏ సభలోనూ రాష్ట్రపతి సభ్యుడు కానప్పటికీ, రాష్ట్రపతికి ఉన్న శాసనాధికారాల కారణంగా పార్లమెంటులో అంతర్భాగంగా గుర్తించాల్సి ఉంటుంది.

- శాసనసభలు సమావేశాల్లో లేనప్పుడు రాష్ట్రపతి ఆర్డినెన్స్‌లు జారీ చేయడం, రాష్ట్రపతి ఆమోద ముద్ర లేకుండా పార్లమెంటు ఆమోదించిన బిల్లు చట్టం కాకపోవడం మొదలైనవి రాష్ట్రపతిని పార్లమెంటులో అంతర్భాగంగా గుర్తిస్తాయని దుర్గా దాస్ బసు పేర్కొన్నారు.
- ఆర్టికల్ 79: రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం. రాష్ట్రపతి ఆమోదం లేకుండా బిల్లులు చట్టాలు కావు. ఈ హోదాలో రాష్ట్రపతి కింది కార్యకలాపాలు నిర్వర్తిస్తారు.
- ఆర్టికల్ 85: పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేస్తారు, వాయిదా వేస్తారు.
- ఆర్టికల్ 86: పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఉభయ సభలను ఉద్దేశించి వేర్వేరుగా గాని, సంయుక్తంగా గాని ప్రసంగించవచ్చు.
- ఆర్టికల్ 87: ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేస్తారు.
- ఆర్టికల్ 99: పార్లమెంటు సభ్యులతో మూడో షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా ప్రమాణ స్వీకారం చేయించేది రాష్ట్రపతి/ రాష్ట్రపతి సూచించిన వ్యక్తి.
- ఆర్టికల్ 123: పార్లమెంటు సమావేశాల్లో లేనప్పుడు దేశ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రపతి ఆర్డినెన్స్‌లు జారీ చేస్తాడు (రాష్ట్రాల్లో అయితే ఆర్టికల్ 213 ప్రకారం గవర్నర్ ఆర్డినెన్స్‌లు జారీ చేస్తారు).

3. **లోటు బడ్జెట్‌ను తగ్గించడానికి ప్రభుత్వం కింది వాటిలో ఏ చర్యలను తీసుకోవచ్చు?**
   1. రెవెన్యూ వ్యయాన్ని తగ్గించడం
   2. కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం
   3. సబ్సిడీలను హేతుబద్ధీకరించడం
   4. దిగుమతి సుంకాన్ని తగ్గించడం
   సరైన సమాధానాన్ని ఎంచుకోండి?
   ఎ) 1, 2 బి) 1, 3
   సి) 1, 2, 3 డి) 1, 2, 3, 4
   సమాధానం: (బి)

వివరణ: ప్రకటన 1: అనవసరమైన రెవెన్యూ వ్యయం ద్రవ్య లోటును పెంచుతుంది. ఇది ప్రభుత్వ వ్యయంలో మెజారిటీ భాగాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి దీని తగ్గింపు ఆర్థిక లోటుపై చాలా పెద్ద ప్రభావాన్ని చూపుతుంది.
ప్రకటన 2: ఇది ద్రవ్య లోటును మరింత పెంచుతుంది.
ప్రకటన 3: సబ్సిడీలు/ రాయితీలు ప్రభుత్వ వ్యయంలో ప్రధాన భాగం, దాని తగ్గింపు ద్రవ్య లోటును తగ్గిస్తుంది.
ప్రకటన 4: ఇది పన్ను రాబడిని తగ్గిస్తుంది. తద్వారా ద్రవ్య లోటును పెంచుతుంది. అందువల్ల ఎంపిక బి సరైనది.

4. **పాత కంప్యూటర్లు లేదా వాటి భాగాలను విచక్షణారహితంగా పారవేయడం వల్ల కింది వాటిలో ప్రధానంగా ఈ-వ్యర్థాలుగా పర్యావరణంలోకి విడుదలయ్యేవి ఏవి?**
   1. బెరీలియం 2. కాడ్మియం
   3. క్రోమియం 4. హెప్టాక్లోర్
   5. పాదరసం (మెర్క్యూరీ)
   6. సీసం (లెడ్) 7. ఫ్లూటోనియం
   పై వాటిలో ఎన్ని సరైనవి?
   ఎ) నాలుగు బి) ఐదు
   సి) ఆరు డి) పైవన్నీ సరైనవే
   సమాధానం: బి

వివరణ: హెప్టాక్లోర్ అనేది ఒక క్రిమి సంహారక మందు. ఫ్లూటోనియం రేడియోధార్మికతను కలిగి ఉంటుంది. కాబట్టి రోజువారీ కంప్యూటర్/ఎలక్ట్రానిక్ వస్తువుల్లో ఉపయోగించరు. అందువల్ల ఎంపిక బి సరైన సమాధానం.

- వాడిపారేసిన ఎలక్ట్రానిక్ వస్తువులను ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వ్యర్థాలు) అంటారు. పాడైన టీవీలు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు, సెల్ చార్జర్‌లు, బ్యాటరీలు, మదర్ బోర్డులు, ఏసీలు, వాషింగ్‌మెషిన్‌లు, రిమోట్లు, సీడీలు, హెడ్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రాలు, సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్లు (సీపీయూ), ఐపాడ్ ఫ్యాక్స్ యంత్రాలు మొదలైన వాటిని ఈ-వ్యర్థాలుగా పేర్కొంటారు. వీటి విడుదల రోజురోజుకూ అధికమవుతూ.. పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుడుంది. ఈ-వ్యర్థాల నుంచి వెలువడే ప్రమాదకర రసాయనాలు భూమిలోకి చేరి భూగర్భ జలాలను విషతుల్యం చేస్తూ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయి.

ఈ-వ్యర్థాల హానికరమైన ప్రభావాలు

1) **నేల కాలుష్యం:** అన్ని ఎలక్ట్రానిక్ వ్యర్థాల్లో పాదరసం, సీసం, ఆర్సెనిక్ వంటి భారీ, హానికరమైన లోహాలు ఉంటాయి. వీటిని మట్టిలోకి పారవేస్తే అది నేలను కలుషితం చేస్తుంది, క్షీణిస్తుంది. మొక్కల జీవిత చక్రం, పెరుగుదలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పంట దిగుబడిని తగ్గిస్తుంది, మొక్కలు ఉత్పత్తి చేసే ఆహారాన్ని కలుషితం చేస్తుంది.
2) **నీటి కాలుష్యం:** ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఉండే విషమూలకాలు నీటిని కలుషితం చేస్తాయి. ఇది జలచరాలు, నీటి వనరులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇటువంటి కలుషిత నీటిని తాగడానికి ఉపయోగిస్తే మానవ జీవనం ప్రమాదంలో పడుతుంది.
3) **వాయు కాలుష్యం:** ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పారవేయడం, రీసైక్లింగ్ చేసేటప్పుడు అనేక హానికరమైన వాయువులు గాలిలోకి విడుదలవుతాయి. ఇలాంటి కలుషిత గాలిని పీల్చడం వల్ల సకల జీవరాశులకు శ్వాసకోశ వ్యాధులు వస్తాయి.
4) **ఆరోగ్య ప్రభావాలు:** ఈ-వ్యర్థాల తొలగింపు, దానికి గురికావడం అన్ని జీవులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. ఈ-వ్యర్థాల వల్ల క్యాన్సర్, నాడీ సంబంధిత రుగ్మతలు, పునరుత్పత్తి సమస్యలు, చర్మ రోగాలు లాంటి మరెన్నో వ్యాధులు వస్తాయి.
5) **శీతోష్ణస్థితి మార్పు:** ఈ-వ్యర్థాల కాలుష్యం కూడా పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది వాతావరణ పరిస్థితులను, పర్యావరణ జీవిత చక్రాన్ని ప్రభావితం చేస్తుంది. దీని ఫలితంగా ఓజోన్ పొర క్షీణత, గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలు ఏర్పడతాయి.

ఈ-వ్యర్థాల కాలుష్యాన్ని నియంత్రించే మార్గాలు

1) **తగ్గించండి, తిరిగి ఉపయోగించండి** (Reduce and Reuse): తగ్గించడం, పునర్వినియోగించడం అత్యంత ప్రభావవంతమైన, సులభమైన మార్గం. ఉపయోగించలేని ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్యాడ్జెట్ల కొనుగోలును తగ్గించడం ఇందులో ఉండవచ్చు. కొత్తవి కొనడానికి బదులుగా ఇప్పటికే ఉన్న పరికరాలను మరమ్మతు చేయడం ద్వారా, గతంలో ఉపయోగించిన వాటిని పారవేయడం కంటే అవసరమైన వారికి దానం చేయడం ద్వారా తగ్గించడం, పునర్వినియోగం సాధించవచ్చు.
2) **రీసైక్లింగ్:** ఈ-వేస్ట్ కాలుష్యాన్ని తగ్గించడానికి రీసైక్లింగ్ మరొక మార్గం. ఎలక్ట్రానిక్ పరికరాలు తరువాత ఉపయోగించగల అనేక ఇతర పదార్థాలను కలిగి ఉంటాయి. ఎలక్ట్రానిక్ పరికరాలను సక్రమంగా రీసైక్లింగ్ చేయడం వల్ల పర్యావరణంలోకి ఎలాంటి విష రసాయనాలు విడుదల కావు.
3) **ఈ-వ్యర్థాల సేకరణ డ్రైవ్‌లు:** సంస్థలు, ప్రభుత్వాలు తమ ఎలక్ట్రానిక్ వ్యర్థ పరికరాలను సక్రమంగా పారవేయడానికి ఈ-వ్యర్థాల సేకరణ డ్రైవ్‌లను ఏర్పాటు చేయవచ్చు. సరైన ఈ-వ్యర్థాల సేకరణ ఈ-వ్యర్థాల కాలుష్యాన్ని తగ్గిస్తుంది. తద్వారా దాన్ని తిరిగి ఉపయోగించవచ్చు, సరిగా రీసైక్లింగ్ చేయవచ్చు.
4) **నిబంధనలు, విధానాలు:** ఉత్పత్తి అయ్యే ఈ-వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం కఠిన నిబంధనలు, చట్టాలను వర్తింపజేయాలి.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు — వ్యాధులు

- ఈ-వ్యర్థాలకు సంబంధించి మదర్‌బోర్డు, చిప్, సర్క్యూట్‌లను ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు. వీటి తయారీలో ప్రమాదకరమైన సీసం, ఆర్సెనిక్, బేరియం, కాడ్మియం, కోబాల్ట్, పాదరసం, నికెల్, జింక్ మొదలైన వాటిని ఉపయోగిస్తారు. వీటిని ఉపయోగించి తయారు చేసిన వస్తువులను పారేస్తే వాటి భాగాల్లో ఉండే రసాయనాలు మట్టితో పాటు భూగర్భ జలాలను విషతుల్యం చేస్తాయి. వీటిని తగలబెట్టడం ద్వారా వచ్చే విష వాయువులు వాతావరణానికి హాని కలిగిస్తాయి.
- సీసాన్ని రీచార్జబుల్ బ్యాటరీలు, ట్రాన్సిస్టర్లు, లిథియం బ్యాటరీల తయారీలో అధికంగా వాడతారు. సీసంతో కలుషితమైన నీటిని తాగితే నాడీ వ్యవస్థతో పాటు మూత్రపిండాలు దెబ్బతింటాయి. పిల్లల్లో బుద్ధిమాంద్యం వస్తుంది. కంప్యూటర్ మానిటర్, సర్క్యూట్ బోర్డులు, కంప్యూటర్ బ్యాటరీ తయారీలో కాడ్మియాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. దీర్ఘకాలం కాడ్మియం ప్రభావానికి గురైతే ఇటాయ్-ఇటాయ్ (Itai-Itai) అనే వ్యాధి కలుగుతుంది.
- మూత్రపిండాలు, ఎముకలను బలహీనపరచడం ఈ వ్యాధి ముఖ్య లక్షణం. దీంతోపాటు ఈ వ్యాధి వస్తే వెన్నెముక, కీళ్లలో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. పాదరసాన్ని (మెర్క్యూరీ) స్విచ్‌లు, పాకెట్ క్యాలిక్యులేటర్, ఎల్‌సీడీల తయారీలో వాడతారు. పాదరసం ఆహారపు గొలుసు ద్వారా మనిషిలోకి చేరి మినిమెటా వ్యాధిని కలుగజేస్తుంది. సెమీకండక్టర్లు, డయోడ్‌లు, లెడ్‌ల తయారీలో వాడే ఆర్సెనిక్ వల్ల క్యాన్సర్, గుండెజబ్బు కలుగుతాయి.

బాసెల్ ఒడంబడిక

- ప్రపంచ దేశాల మధ్య హానికర వ్యర్థ పదార్థాల రవాణాను నిషేధిస్తూ బాసెల్ ఒడంబడిక జరిగింది. అభివృద్ధి చెందిన దేశాల నుంచి హానికర వ్యర్థ పదార్థాలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు రవాణా చేయడాన్ని బాసెల్ ఒడంబడిక నిషేధిస్తుంది. అయితే ఈ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ అమెరికా, ఐరోపా యూనియన్ దేశాలు తమ దేశాల్లో విడుదలైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఆఫ్రికాలోని ఘనా, నైజీరియా, ఆసియాలోని భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, మలేసియా, చైనా వంటి దేశాలకు తరలిస్తున్నాయి.

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

యూజీసీ నెట్- 2024

యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) 2024 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది.

- యూజీసీ నెట్-2024
- **మొత్తం సబ్జెక్టుల సంఖ్య:** 83
- ఈ పరీక్షలో క్వాలిఫై అయిన వారు జేఆర్ఎఫ్/ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు అర్హులు.
- అర్హతలు, పరీక్ష విధానం తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 10
- **వెబ్‌సైట్:** https://ugcnet.nta.ac.in

సెయిల్‌లో..

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 55
- **పోస్టులు:** మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 8
- **వెబ్‌సైట్:** https://sailcareers.com

ఐఐటీలో...

జోధ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 122
- **పోస్టులు:** టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 7
- **వెబ్‌సైట్:** https://www.iitj.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: పీఐఈ, గ్రూప్స్: తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'మిషన్ 2030' అనే మాస్టర్ ప్లాన్‌ను ఏ రాష్ట్రం ప్రకటించింది?

కరెంట్ అఫైర్స్

1. **సముద్రగర్భ అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ఏ దేశంలో కొత్త ద్వీపం ఏర్పడింది?**
   1) అమెరికా 2) ఇండియా
   3) చైనా 4) జపాన్
2. **స్పెర్మ్ వేల్స్ కోసం ప్రపంచంలోని మొదటి సముద్ర రక్షిత ప్రాంతాన్ని సృష్టించిన ద్వీప దేశం ఏది?**
   1) శ్రీలంక 2) డోమినికా
   3) మాల్దీవులు 4) ఫిజీ
3. **ఇటీవల ICAR-సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు భారతీయ జలాల్లో ఎన్ని కొత్త జాతుల చేపలను గుర్తించారు?**
   1) 1 2) 5
   3) 4 4) 2
4. **ఎవరెస్ట్ పర్వతం ముందు 21,500 అడుగుల ఎత్తులో హెలికాప్టర్ నుంచి దూకి ప్రపంచంలోనే మొదటి మహిళగా ఘనత సాధించినది ఎవరు?**
   1) రాధ 2) అనుశ్రీ
   3) శీతల్ మహాజన్ 4) ప్రియా జోక్లె
5. **ఇటీవల ఏ దేశం భారతదేశానికి ఇగ్లా-ఎస్ అనే యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ క్షిపణులను సరఫరా చేయడానికి ఒప్పందంపై సంతకం చేసింది?**
   1) బ్రిటన్ 2) రష్యా
   3) జపాన్ 4) అమెరికా
6. **'సిర్టోడిక్టిలస్ వైరెంగ్టెన్సిస్' అనే కొత్త బల్లి జాతిని ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?**
   1) సిక్కిం 2) మిజోరం
   3) అస్సాం 4) నాగాలాండ్
7. **'AAINA డ్యాష్‌బోర్డ్ ఫర్ సిటీస్' అనే పోర్టల్‌ను ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
   1) హెల్త్ 2) ఎడ్యుకేషన్
   3) హోమ్ 4) హౌసింగ్
8. **ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సంభాషణ 2023 సమావేశం ఎక్కడ నిర్వహించారు?**
   1) న్యూఢిల్లీ 2) బెంగళూరు
   3) చెన్నై 4) ముంబయి
9. **ఇటీవల మరణించిన సుబ్రతారాయ్ ఏ సంస్థకు అధిపతి?**
   1) RIL
   2) Sahara group
   3) Amul 4) ONGC
10. **హిందీ, ఆంగ్లంతో పాటు ఏ ప్రాంతీయ భాషల్లో ఫుడ్ సేఫ్టీ కంప్లయన్స్ సిస్టమ్ పోర్టల్‌ను ప్రారంభించారు?**
    1) కన్నడ 2) పంజాబ్
    3) తెలుగు 4) తమిళ్
11. **భారతదేశంలో ఏ సంస్థకు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించడానికి అవసరమైన లైసెన్స్‌లు మంజూరు చేశారు?**
    1) అమోగ్ 2) టెరబెట్
    3) ఇంటర్‌డెస్క్
    4) జియో శాటిలైట్ కమ్యూనికేషన్స్
12. **వన్డేల్లో అత్యధిక సెంచరీలు కొట్టిన ఆటగాడిగా ఎవరు నిలిచారు?**
    1) కె.ఎల్. రాహుల్
    2) శ్రేయస్ అయ్యర్
    3) విరాట్ కోహ్లీ
    4) సచిన్ టెండూల్కర్
13. **జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?**
    1) నవంబర్ 14
    2) నవంబర్ 15
    3) నవంబర్ 16
    4) నవంబర్ 17
14. **జన జాతీయ గౌరవ్ దివస్ ఎప్పుడు జరుపుకొంటారు?**
    1) నవంబర్ 14
    2) నవంబర్ 15
    3) నవంబర్ 16 4) నవంబర్ 17

సమాధానాలు			
1. 4	2. 2	3.4	4.3
5. 2	6. 2	7.4	8.1
9. 2	10. 3	11.4	12.3
13. 2	14. 2		

1. **గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ నిర్మిస్తున్న యాంటీ సబ్‌మెరైన్ వార్ ఫేర్ షోలో వాటర్ క్రాఫ్ట్ ల్లో నాలుగో ఓడ పేరేమిటి?**
   1) INS Kaveri
   2) INS Amini
   3) INS Prabhala
   4) INS Vinmay
2. **స్పెయిన్ నూతన ప్రధానమంత్రిగా ఎవరు తిరిగి ఎన్నికయ్యారు?**
   1) రిషి సునాక్ 2) పెడ్రో శాంచెజ్
   3) జిన్‌పింగ్ 4) వి.పుతిన్
3. **'మిషన్ 2030' అనే మాస్టర్ ప్లాన్‌ను ఏ రాష్ట్రం ప్రకటించింది?**
   1) కేరళ 2) బిహార్
   3) అస్సాం 4) ఉత్తరప్రదేశ్
4. **ఇన్ఫోసిస్ అవార్డ్స్ 2023లో ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో అవార్డును ఎవరు గెలుచుకున్నారు?**
   1) సచ్చిదానంద త్రిపాఠి
   2) కల్యాణ్ దిలీప్
   3) వినోద్ కుమార్ 4) ఆర్.కె.సింగ్
5. **లైఫ్‌టైమ్ డిస్టర్బింగ్ ది పీస్ అవార్డు అందుకున్న ప్రముఖ రచయిత ఎవరు?**
   1) జె.లహరీ 2) రవిచంద్ర
   3) సాల్మన్‌రుచిది 4) వేణుగోపాల్
6. **క్యాన్సర్ కణాలను చంపేసే 'కిల్‌స్విచ్'ను ఏ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు?**
   1) బెర్నార్డ్ 2) బీజింగ్
   3) కాలిఫోర్నియా 4) ఆక్స్‌ఫర్డ్
7. **నీతి ఆయోగ్ ఇటీవల ఒక సంవత్సర కాలానికి ఎంత మంది విశిష్ట సభ్యులను నియమించింది?**
   1) 3 2) 4 3) 5
   4) 6
8. **ఆర్బీఐ ఫిన్‌టెక్ విభాగానికి అధిపతిగా ఎవరు నియమితులయ్యారు?**
   1) మనోజ్‌పాండే 2) ఆర్.సుధాకర్
   3) పి.వాసుదేవన్ 4) సత్యమూర్తి
9. **బ్రిటన్ నూతన విదేశాంగ మంత్రిగా ఎవరు నియమితులయ్యారు?**
   1) డేవిడ్ కెమెరాన్ 2) జేమ్స్ అలెక్స్
   3) జె.అహ్మద్ 4) నీరా టాండన్
10. **9వ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ఎక్కడ నిర్వహించారు?**
    1) ఫరీదాబాద్ 2) న్యూఢిల్లీ
    3) చెన్నై 4) బెంగళూరు
11. **'మిత్రశక్తి 2023' ఉమ్మడి మిలిటరీ వ్యాయామం భారత్ ఏ దేశంతో కలిసి నిర్వహించింది?**
    1) సింగపూర్ 2) శ్రీలంక
    3) యూకే 4) అమెరికా
12. **ప్రపంచ తత్వశాస్త్ర దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) నవంబర్ 3వ ఆదివారం
    2) నవంబర్ 3వ శనివారం
    3) నవంబర్ 3వ శుక్రవారం
    4) నవంబర్ 3వ గురువారం
13. **జాతీయ పత్రికా దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) నవంబర్ 15 2) నవంబర్ 16
    3) నవంబర్ 17 4) నవంబర్ 18
14. **సహనం కోసం అంతర్జాతీయ దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) నవంబర్ 15
    2) నవంబర్ 16
    3) నవంబర్ 17 4) నవంబర్ 18
15. **2023 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచీలో ఇండియా ర్యాంక్ ఎంత?**
    1) 160 2) 162
    3) 161 4) 163
16. **ప్రతి సంవత్సరం జన్ ఔషధి దివస్‌ను ఎప్పుడు నిర్వహిస్తారు?**
    1) జనవరి 7 2) ఫిబ్రవరి 7
    3) మార్చి 7 4) ఏప్రిల్ 7

సమాధానాలు			
1. 2	2. 2	3.1	4. 1
5. 3	6. 3	7. 2	8. 3
9. 1	10.1	11.2	12. 4
13. 2	14.2	15.3	16. 3

1. **ఇటీవల భారత పర్యటనకు వచ్చిన రిచర్డ్ మార్లెస్ ఏ దేశ రక్షణ శాఖ మంత్రి?**
   1) జపాన్ 2) అమెరికా
   3) యూకే 4) ఆస్ట్రేలియా
2. **ఇటీవల భారత్ ఏ దేశానికి మధ్య 2+2 మంత్రుల డైలాగ్ ప్రారంభమైంది?**
   1) ఆస్ట్రేలియా 2) ఇటలీ
   3) యూకే 4) స్పెయిన్
3. **ఎన్నో ఎడిషన్ 2+2 మంత్రుల డైలాగ్ భారత్, ఆస్ట్రేలియా దేశాల మధ్య ప్రారంభమైంది?**
   1) 1 2) 2 3) 3 4) 4
4. **ఇటీవల వార్తల్లో నిలిచిన మహ్మద్ మెయిజ్జు ఏ దేశ అధ్యక్షుడు?**
   1) నేపాల్ 2) మాల్దీవులు
   3) బంగ్లాదేశ్ 4) చైనా
5. **ఇటీవల స్టార్‌షిప్ అనే రాకెట్‌ను ఏ దేశం ప్రయోగించింది?**
   1) అమెరికా 2) యూకే
   3) జర్మనీ 4) ఇటలీ
6. **'Space X' అనే సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
   1) 2001 2) 2002
   3) 2003 4) 2004
7. **నాసా ప్రస్తుత చీఫ్ బిల్‌నెల్సన్, అయితే నాసా సంస్థను ఎప్పుడు స్థాపించారు?**
   1) 1956 2) 1957
   3) 1958 4) 1960
8. **ఇటీవల భారత పర్యటనకు వచ్చిన పెన్సీ వాంగ్ ఏ దేశ విదేశాంగ మంత్రి?**
   1) ఆస్ట్రేలియా 2) జపాన్
   3) చైనా 4) రష్యా
9. **దేశంలోనే నంబర్ 1 మెరైన్ స్టేట్‌గా ఏ రాష్ట్రం అవతరించింది?**
   1) ఏపీ 2) కేరళ
   3) గుజరాత్ 4) గోవా
10. **ప్రస్తుతం దేశంలో ప్రధాన ఓడరేవులు ఎన్ని?**
    1) 11 2) 12 3) 13 4) 14
11. **జాతీయ ఫార్మా కమిషన్ బిల్లును ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?**
    1) 2021 2) 2022
    3) 2023 4) 2024
12. **దేశంలో FAME 1 స్కీమ్‌ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?**
    1) 2014 2) 2015
    3) 2016 4) 2017
13. **ఇటీవల అశోక్ వస్వాని ఏ బ్యాంకు నూతన ఎండీ/సీఈవోగా నియమితులయ్యారు?**

   1) SBI 2) KOTAK
   3) ICICI 4) AXIS
14. **అలోక్‌వర్మ ఏ సంస్థకు నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎన్నికయ్యారు?**
    1) CRPF 2) BSF
    3) SPG 4) ITBP
15. **ఇటీవల ఎన్నో ఎడిషన్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ని (2023) మోదీ ప్రారంభించారు?**
    1) 1 2) 2 3) 3 4) 4
16. **ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ 2023 ఎక్కడ ప్రారంభమైంది?**
    1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
    3) ముంబయి 4) కొచ్చి
17. **దేశీయ ఔషధ పరిశ్రమ ఏ సంవత్సరం నాటికి 16.60 లక్షల కోట్లకు చేరుకోనుంది?**
    1) 2024 2) 2025
    3) 2030 4) 2035
18. **2023 గ్లోబల్ యూనికార్న్ ర్యాంకింగ్స్‌లో భారత ర్యాంకు ఎంత?**
    1) 1 2) 2 3) 3 4) 4
19. **ఇటీవల ఏ దేశంలో 'సైక్లోన్ మిధి